క్లుప్తంగా

వైఎస్సార్ బీమా పేదలకు వరం


రాజాం: బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా నగదు అందిస్తున్న దృశ్యం

సంతకవిటి: వైఎస్సార్ బీమా పథకం పేదలకు వరం లాంటిదని వైఎస్సార్ సీపీ రాజాం రూరల్ కన్వీనర్ లావేటి రాజగోపాలనాయుడు అన్నారు. గురువారం మండలంలోని సీఎస్ఆర్ పురంలో తుమ్మగుంట చిన్నమ్మడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10 వేల నగదును అందజేశారు. మిగిలిన నగదును నేరుగా నామినీ బ్యాంకు ఖాతాకి జమ అవుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్కేఎస్ ప్రసాద్, వెల్ఫేర్ అసిస్టెంట్ కె.భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

రాజాం సిటీ: ప్రముఖ పారిశ్రామికవేత్త గ్రంధి మల్లిఖార్జునరావు సమకూర్చిన దుస్తులను జీఎంఆర్ వీఎఫ్ ఆధ్వర్యంలో గ్రామాల్లోని పేదలకు పంపిణీ చేస్తున్నారు. గురువారం మండలంలోని డీఆర్ఎస్‌వలస గ్రామంలో ఉన్న నిరుపేదలు, వృద్ధులు, దివ్యాంగులకు సర్పంచ్ కరణం తులసినాయుడు చేతుల మీదుగా దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో జీఎంఆర్‌వీఎఫ్ జీఎం కె.జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం: మండలంలోని నెమలాం గ్రామంలో ఉన్న నిరుపేదలు, వృద్ధులు, దివ్యాంగులకు జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం దుస్తుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నరసింహులు, జీఎంఆర్ వరలక్ష్మీ పౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రేగిడి: మండలంలోని వావిలవలస గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త పాలూరి సిద్దార్థ చేతులమీదుగా గ్రామంలోని పలువురు వృద్ధులు, అనాథలకు గురువారం చీరలు, పంచెలు పంపిణీ చేశారు. కొత్తవలసకు గ్రామ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ వీటిని అందజేసిందని ఆయన తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి


తెర్లాం: యువత క్రీడల్లో రాణించాలని బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండలంలోని కూనాయవలస గ్రామంలో యువతకు క్రీడా పరికరాలు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యం కలుగుతుందన్నారు. క్రీడల్లో రాణించిన ఎంతోమంది ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని పేర్కొన్నారు. జాతీయ యువజన దినోత్సవం రోజున యువతకు క్రీడా పరికరాలు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బాడంగి ఎన్వైకే కో–ఆర్డినేటర్ పృథ్వీరాజ్, సర్పంచ్ బి.విజయబాబు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ముడుపుల సేవ


ముడుపులు సమర్పిస్తున్న భక్తులు


మెంటాడ: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వరాలయంలో భక్తిశ్రద్ధలతో ముడుపుల సేవ గురువారం నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు ఫణిహారం శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో దాదాపు 300 మంది భక్తులు పాల్గొని, స్వామి కృపకు పాత్రులయ్యారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాచర్ల అప్పారావు, ముప్పిడి నగేష్ పాల్గొన్నారు.

ఆర్డీఓ పరిశీలన


రైస్‌మిల్లు యాజమాన్యంతో మాట్లాడుతున్న ఆర్డీఓ శేషశైలజ

బొబ్బిలి రూరల్: మండలంలోని కలువరాయి, కోమటపల్లి రైతు భరోసా కేంద్రాలు, కృష్ణాపురం రైస్‌మిల్లును ఆర్డీఓ పి.శేషశైలజ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఇప్పటివరకు ఏ మేర ధాన్యం కొనుగోలు జరిగాయి.. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలించారా లేదా అన్న విషయాలపై ఆరాతీశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీఏ ఎం.శ్యామ్ సుందర్, తహసీల్దార్ ఎస్.రాజారావు, సీఎస్ డీటీ ఆర్.సాయికృష్ణ పాల్గొన్నారు.

శరవేగంగా అభివృద్ధి పనులు


సంకిలి గ్రామంలో జరుగుతున్న కాలువ నిర్మాణ పనులు

రేగిడి: మండలంలోని సంకిలి, ఏవీపురం, అంబాడ, చిన్నశిర్లాం, ఉప్పర్నాయుడువలస గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం చేపడుతున్నారు. దీంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సంక్రాంతి సందడి

బొబ్బిలి, రాజాం నియోజకవర్గాల్లో గురువారం సంక్రాంతి సందడి నెలకొంది. చిన్నారులు, యువత, మహిళలు సంప్రదాయ వస్త్రధారణల్లో మెరిసి, పల్లెకు పండగ వాతావరణం తీసుకువచ్చారు. ఏ వీధి వెళ్లినా రంగురంగుల రంగవల్లులు, డూడూ బసవన్న, హరిదాసుల వేషధారణలు కనువిందు చేశాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో వేసిన గ్రామీణ సెట్లు ఆకట్టుకున్నాయి.

–సాక్షి నెట్‌వర్క్


బొబ్బిలి: భోగి మంట వేస్తున్న గ్రామస్తులు


బొబ్బిలి: హరిదాసుకు భత్యం వేస్తున్న మహిళ


బొబ్బిలి: ఆకట్టుకున్న గ్రామీణ వాతావరణ నేపథ్యం సెట్


బొబ్బిలి రూరల్: డూడూ బసవన్న పాట


బొబ్బిలి రూరల్: గ్రామాల్లో తిరుగుతున్న పగటి వేషగాళ్లు


వంగర: సంక్రాంతి సంబరాల్లో గ్రామస్తులు


బొబ్బిలి రూరల్: హరిదాసు వేషధారణలో చిన్నారి


సంప్రదాయ వస్త్రధారణలో చిన్నారులు



బొబ్బిలి రూరల్: నారాయణప్పవలసలో విద్యార్థినుల ఆటాపాట



రామభద్రపురం: శ్రీరామ్‌నగర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సంక్రాంతి సంబరాలు

గృహసారథులతో పార్టీ మరింత బలోపేతం

● ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు


రామభద్రపురం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు

రామభద్రపురం: గృహసారథుల నియామకంతో వైఎస్సార్ సీపీ మరింత బలోపేతమవుతుందని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావుతో కలిసి గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన ప్రస్తుతం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్తున్న నాయకులకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలకు 175 అసెంబ్లీ స్థానాలు గెలవడం ఖాయమని జోస్యం చెప్పారు. నవరత్నాలు–సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఒరవడి సృష్టిస్తోందన్నారు. గతంలో టీడీపీ హయాంలో సంక్షేమ పథకాల్లో లబ్ధిదారుల సంఖ్యను ఎలా తగ్గించాలనే ఆలోచన చేస్తే ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాత్రం అర్హులైన లబ్ధిదారులెవ్వరికీ అన్యాయం జరగకుండా సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. ప్రతీ కుటుంబానికి ఏదో విధంగా లబ్ధి చేకూరుస్తోందన్నారు. టీడీపీ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని, 14 ఏళ్లు ముఖ్యమంత్రి పదవిలో ఉన్న చంద్రబాబు ఆందోళన చూస్తుంటే టీడీపీకి ఇక నూకలు చెల్లినట్లేనన్న సంకేతం వెలువడుతోందన్నారు. అన్ని వర్గాల ప్రజలు వైఎస్సార్ సీపీ వైపే ఉన్నారని, రానున్నవే టీడీపీకి చివరి ఎన్నికలని, మళ్లీ వైఎస్సార్ సీపీయే అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. పార్టీకి సంబంధించిన ప్రతీ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత సచివాలయ కన్వీనర్లు, గృహసారథులదేనన్నారు. నిజాలు మాత్రమే ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరారు. ఈ నెల 20వ తేదీలోగా గృహ సారథులను నియమించి, జాబితాను నియోజకవర్గ పార్టీ కార్యాలయానికి పంపించాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డబ్ల్యుఎస్ రాయులు, పీఏసీఎస్ చైర్మన్ కె. చంద్రశేఖర్, మండల బూత్‌కమిటీ చైర్మన్ పి. ఏక్‌నాథ్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు సీహెచ్ సింహాచలంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గృహసారథులను నియమించాలి..

బాడంగి: వైఎస్సార్ సీపీ బలోపేతానికి గృహసారథులను నియామకం తప్పనిసరిగా చేపట్టాలని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు సూచించారు. గురువారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడిన ఆయన సంక్రాంతి పండగ సందడిలో పడిపోయి పార్టీకి ఎంతో కీలకమైన గృహసారథుల నియామకం విస్మరించరాదన్నారు. ప్రతీ యాభై ఇళ్లకు ఇద్దరు గృహసారథులను నియమించాలని, అందులో ఓ ఆడ, ఓ మగ ఉండాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు, పవన్‌లను ప్రజలు నమ్మరు

● ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగులు, ఎమ్మెల్సీ విక్రాంత్

రేగిడి: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌లను ప్రజలు నమ్మరని ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడుతూ అధికార దాహం కోసం ఇరువురు నేతలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు మంచి చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఎప్పుడు కూలగొడతామా అని కాచుకు కూర్చొన్నారని దుయ్యబట్టారు. ఎన్నికల మేనిఫెస్టోలోని అన్ని హామీలు నెరవేర్చడంతో పాటు కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ఒక్క సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. ఎంతమంది ప్రతిపక్ష పార్టీ నాయకులు కుయుక్తులు పన్నినా 2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేది సీఎం జగన్‌మోహన్‌రెడ్డేనన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు టి.అచ్చెన్నాయుడు, వి.జగన్‌మోహనరావు, రేగిడి పీఏసీఎస్ అధ్యక్షుడు ఎన్.పెంటన్నాయుడు, ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో యువతే కీలకం


మాట్లాడుతున్న వ్యక్తిత్వ వికాస నిపుణులు రవికుమార్

రాజాం సిటీ: దేశాభివృద్ధిలో యువతే కీలకమని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, రచయిత దుప్పల రవికుమార్ అన్నారు. మండలంలోని కంచరాంలో గ్రంథాలయ 9వ వార్షికోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి వివేకానందుని మాటలు యువత గుర్తు తెచ్చుకుని మెలగాలన్నారు. ప్రతిఒక్కరూ మానవతా దృక్పథంతో ఉండాలని, తోటి వారి పట్ల దయాగుణం కలిగి ఉండాలన్నారు. అలాగే జీవితంలో ఉన్న స్థాయిలో సిరపడేందుకు అందరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం మండల స్థాయి క్విజ్ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయానికి ప్రజల సహకారంతో శాశ్వత భవనం నిర్మించనున్నట్లు అధ్యక్షుడు పొదిలాపు శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో జి.అప్పలనాయుడు, పి.తిరుపతిరావు, ఎంపీటీసీ కె. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు


సంతకవిటి: బహుమతులతో విద్యార్థులు

సంతకవిటి: జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మండలంలోని బొద్దూరు గ్రామంలో మేం సైతం యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం ఎనిమిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఓ కేజీబీవీ పాఠశాల విద్యార్థులు పాల్గొనగా, వీటిలో మందరాడ, బొద్దూరు, మామిడిపల్లి పాఠశాలల జట్లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి, నగదు బహుమతులు కైవసం చేసుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.మల్లేశ్వరరావు, వి.రవిశంకర్, బి.పార్వతి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత


మహిళకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ జగన్‌మోహనరావు

సంతకవిటి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ గురువారం అందజేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు చేతుల మీదుగా చందక హైమాకు రూ.1.80 లక్షలు, పొగిరి పద్మకు రూ.70 వేలు, ఎన్ని ఉమామహేశ్వరరావుకు రూ.60 వేల చెక్కులు వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు డి.తిరుపతి జి.బాబూరావునాయుడు, సర్పంచ్ జి.పద్మజరమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

రామభద్రపురం: గ్రామాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఈవోపీఆర్డీ వెంకటరమణ, పంచాయతీరాజ్ ఏఈఈ జె.రమేష్‌లతో గురువారం సమావేశమైన ఆయన గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం మంజూరు చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను అభివృద్ధి పనులకు సక్రమంగా వినియోగించాలని సూచించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, విద్యుత్, తాగునీటి వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కొత్తరేగ సర్పంచ్ మురళీకృష్ణ, కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

ఉపకరణాల పంపిణీకి దివ్యాంగులను గుర్తించాలి

రాజాం సిటీ: పట్టణంలోని వార్డు సచివాలయం పరిధిలో ఉపకరణాల పంపిణీకి అర్హులైన దివ్యాంగులను గుర్తించాలని కమిషనర్ డీటీవీ కృష్ణారావు సూచించారు. గురువారం పట్టణంలోని వార్డు వెల్ఫేర్ కార్యదర్శులతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ వికలాంగులను కేటగిరీల వారీగా గుర్తించి, నివేదిక తయారు చేయాలన్నారు. అర్హులకు చేతికర్రలు, చెవిటి మిషన్లు అందిస్తామన్నారు.

అన్నదానం

రాజాం సిటీ: పట్టణంలోని అనాథ ఆశ్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో గురువారం అన్నదానం చేశారు. చిల్లా హర్షిత పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు ఉమామహేశ్వరరెడ్డి, లలితకుమారిరెడ్డి తమ సేవాభావం చాటుకున్నారు. తమ కూతురు బర్త్‌డే నాడు ఇలా అనాథలకు అన్నసంతర్పణ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పి.శ్రీనివాసరావు, కానిస్టేబుల్ గాయత్రి పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నిరసన

బొబ్బిలి: పాతపెన్షన్ విధానం అమలు చేయాలని, పెండింగ్ డీఏ విడుదల చేయాలని రైల్వే ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదే విషయమై గురువారం సాయంత్రం స్థానిక రైల్వేస్టేషన్ వద్ద కొవ్వొత్తుల నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ నాయకులు బీవీ రమణ, బొబ్బిలి బ్రాంచి కార్యదర్శి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

రాజాం సిటీ: పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం కావాలని ఎంపీడీఓ బాసూరి శంకరరావు అన్నారు. మండలంలోని సోపేరు గ్రామంలో చెత్తబుట్టల పంపిణీ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా క్లాప్ మిత్రలకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ వి.శ్రీనివాసరావు, సర్పంచ్ ఎం.రాము, కార్యదర్శి బి.రాము, ఎంపీటీసీ పి.చిన్నారావు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ సందర్శన

బొబ్బిలి: పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఉన్న పారిశుద్ధ్య కార్మికుల మస్తరు కార్యాలయాన్ని మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పండగ రోజుల్లో సెలవులు లేకుండా పనిచేయాలని, కొన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు, ఇంటింటి చెత్త సేకరణకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని కోరారు.

ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలి

రేగిడి: చిత్తశుద్ధి, నిబద్ధతతో పనిచేసి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని ఎంపీడీఓ జి.కాశీవిశ్వనాథరావు సూచించారు. గురువారం మండలంలోని లింగాలవలస, అంబాడ గ్రామ సచివాలయాలను గురువారం సందర్శించిన ఆయన తొలుత రికార్డులు, ఉద్యోగుల పనితీరును పరిశీలించారు. అర్హులకే పథకాలు అందిస్తూ, ప్రతీ ప్రజా సమస్యను పరిష్కరించాలన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

తెర్లాం: ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తహసీల్దార్ డోల రాజేశ్వరరావు సూచించారు. మండలంలోని ఆమిటి గ్రామంలో ఉన్న శ్రీసత్య శ్రీదేవి మోడరన్ రైస్‌మిల్లును గురువారం తనిఖీ చేసిన ఆయన మిల్లుకు ఇంతవరకు ఏ మేర ధాన్యం వచ్చాయని, బియ్యం ఎన్ని క్వింటాళ్లు పంపించారని మిల్లు యజమాని సత్యనారాయణను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి రైస్‌మిల్లుకు ధాన్యం వచ్చిన వెంటనే హమాలీలతో ధాన్యం దింపించాలన్నారు. రైతులు ధాన్యాన్ని రైస్‌మిల్లుకు తెచ్చిన వాటికి రైస్‌మిల్లు యజమానితో ధాన్యం చేరినట్లు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని కస్టోడియన్ అధికారికి సూచించారు.

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

తెర్లాం: మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని వైస్ ఎంపీపీ చేపేన సత్యనారాయణ, ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ అన్నారు. మండలంలోని రంగప్పవలస గ్రామంలోని నాంచారమ్మ చెరువు గట్టుపై కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం గురువారం చేపట్టారు. సర్పంచ్ శనపతి రాంబాబు ఆధ్వర్యంలో వారు మొక్కలు నాటి, ప్రతిఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలన్నారు. మొక్కలు మానవ మనుగడకు దోహదం చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ జగదీశ్వరరావు, ఎంఈఓ త్రినాథరావు, ఈఓపీఆర్డీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుని బోధనలు అనుసరణీయం

బొబ్బిలి: వివేకానందుని బోధనలు దేశ సన్మార్గానికి ఎంతో ఉపయోగపడ్డాయని, ఆయన బోధనలు అనుసరణీయమని డీఎస్పీ బి.మోహనరావు అన్నారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 160వ జయంతి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన నడిచిన బాటలో యువత నడిచి, మెరుగైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు.

వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకం


బొబ్బిలి రూరల్: కృష్ణాపురంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు


బాడంగి: గ్రంథాలయంలో వివేకానందుని చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దుర్గాప్రసాద్, రవిబాబు


తెర్లాం ఎంపీడీఓ కార్యాలయంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ రామకృష్ణ


రాజాం/రాజాం సిటీ: సారథిలో వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పిస్తున్న దృశ్యం


వంగర: వివేక్ మాస్టర్ మైండ్స్ హైస్కూల్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

బొబ్బిలి, రాజాం నియోజకవర్గాల్లో స్వామి వివేకానంద 160వ జయంతి గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు, వక్తలు వివేకానందుని జీవిత చరిత్రను వివరించారు. ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని, ప్రతిఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.

–సాక్షి నెట్‌వర్క్